www.apteachers.in

# 5. శతక మధురిమ

## చదవండి - ఆలోచించి చెప్పండి.

*రాజేశ్ :* *రవీ! బాగున్నావా!*

*రవి:* *బాగున్నాను రాజేశ్. రాజేశ్ నువ్వేంచేస్తున్నావు? మన చిన్ననాటి మిత్రులు ఎవరైనా కలుస్తున్నారా?*

*రాజేశ్ :* *ఆ! ఆ! అందరూ కలుస్తున్నారు. సంతోష్ లాయరైనాడు. భానుటీచరైనాడు. మధు వ్యాపారం చేస్తున్నాడు. సుభాష్ రాజకీయనేతగా ఎదిగాడు. ఇలా అందరూ ఒక్కోరంగంలో నీతి నిజాయితీలతో రాణిస్తున్నారు.*

*రవి:* *చిన్నప్పుడు మనం చదివిన చదువు, నేర్చుకున్న జ్ఞానం ఊరికేపోతుందా? ఆచదువుల ఫలితం, గురువుల దీవెనలు అన్నీ కలిస్తేనే మన అభివృద్ధి.*

*రాజేశ్ :* *ఔనౌను! శతక పద్యాల్లోని నీతులు మనవ్యక్తిత్వానికి బాటలు వేశాయి. ఆత్మవిశ్వాసాన్ని నింపాయి కదూ!*

*రవి:* *బాగా చెప్పావు రాజేశ్! శతక పద్యాలు నేటికీ మార్గదర్శకాలు మీపిల్లలకు కూడా నేర్పించుబాగా!*

*రాజేశ్ :* *నేర్పుతున్నాను రవీ! సరే రవీ! బస్సు వచ్చింది. మళ్ళీ కలుద్దాం.*

### ప్రశ్నలు:

1. సంభాషణను బట్టి వారు ఎవరని భావిస్తున్నారు?
2. వారి అభివృద్ధికి కారణాలేవి?
3. వ్యక్తిత్వాన్ని ఏవి తీర్చిదిద్దుతాయి?
4. ఏవి నేటితరానికి మార్గదర్శకాలని రవి చెప్పాడు?

### పాఠ్యాంశ ఉద్దేశం / నేపథ్యం

శతకాలు నైతిక విలువలను పెంపొందింపజేస్తాయి. భావిజీవితాన్ని తీర్చిదిద్దుతాయి. పద్యాల్లో దాగిన నైతిక విలువలను తెల్పడమే ఈ పాఠం ఉద్దేశం.

Downloaded from www.apteachers.in

www.apteachers.in

## ప్రక్రియ

---

## విద్యార్థులకు సూచనలు

- 
- 
- 

## కవి పరిచయం

1. శ్రీ లొంక రామేశ్వర శతక కర్త నంబి శ్రీధరరావు (1934–2001) (కవిరాజు)
   నివాసం – భీంగర్, నిజామాబాదు జిల్లా.
   శ్రీమన్నింబాచల మహాత్మ్యం, శ్రీమన్నింబగిరినరసిం, శారదాగణితం, శ్రీలాంక రామేశ్వరా శతకం. (సిరికొండ మం॥ లొంక రామేశ్వరాలయం.
2, నింబగిరి నరసింహ శతక కర్త – అందెవేంకటరాజం. (1933 – 2006)
   నవోదయం, మణిమంజూష, కళాతపస్విని పద్యకావ్యాలు.
   భారతరాణి నాటికల సంపుటి
   నింబగిరి శతకం, ఈశ్వర శతకం – శతకాలు.
   వానమామలై వరదాచార్యుల కృతులు – అనుశీలనం – సిద్ధాంతగ్రంథం.
   మధురపూజ, కవిశిరోమణి అవధాన యువకేసరి, అవధాన చతురానన.
3. విశ్వనాథేశ్వరా శతక కర్త గుమ్మన్నగారి లక్ష్మీనరసింహ శర్మ (1934–2011)
   స్వస్థలం : మెదక్ జిల్లా పోతారెడ్డి పేట
   బిరుదులు : అవధానశశాంక, ఆశుకవిశేఖర
   రచనలు : కవితాకళ్యాణి, అవధాన సరస్వతి, వాగీశ్వరస్తుతి, ఆద్యమాతృక, పద్యోద్యానము, 300 అవధానాలు
4. ఉత్పలమాల శతక కర్త ఉత్పల సత్యనారాయణచార్య (పల్లెర్ల)



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

Downloaded from www.apteachers.in

5. బాకవరాంజనేయ శతకకర్త ఆచార్య వేంకటరావు పంతులు (1937 – 1994)
స్వస్థలం : శంకర్‌పల్లి రంగారెడ్డి జిల్లా గీతాయజ్ఞాలు, రామనామ జపయజ్ఞాలు, సత్సంగ కార్యక్రమాలు శ్రీశ్రీశ్రీ లక్ష్మీకాంత్‌రావు బాబా గారి సన్నిహితులు.
6. తరిగొండ నృసింహ శతక కర్త తరిగొండ వెంగమాంబ.
చిత్తూరు జిల్లా తరిగొండ గ్రామం. బాల్యం నుంచే భగవద్భక్తురాలు.
రచనలు : తరిగొండ నృసింహశతకం, శివనాటకం, నారసింహవిలాసకథ అనే యక్షగానాలు, రాజయోగామృతం ద్విపద కావ్యం, శ్రీవేంకటాచల మహాత్మ్యం, అష్టాంగ యోగసారం, వాశిష్ఠ రామాయణం, పద్యకావ్యాలు.
7. చిత్తశతక కర్త శ్రీపతి భాస్కరకవి.
కాలం : 17వ శతాబ్ది
చాళుక్యయుగంలో వీరశైవమతాన్ని ఆచరించి ప్రచారం చేసిన శ్రీపతి పండితుని వంశీయుడని పరిశోధకుల భావన.
8. మల్లభూపాలీయం నీతిశతక కర్త ఎలకూచి బాలసరస్వతి.
క్రీ.శ.1600 ప్రాంతానికి చెందినవాడు. మహబూబ్‌నగర్ జిల్లా జటప్రోలు సంస్థానంలో సురభిమాధవరాయల వద్ద ఆస్థానకవిగా ఉన్నాడు. తెలుగులో తొలి త్ర్యర్థికావ్యమైన 'రాఘవ యాదవ పాండవీయం' రచించినవాడు. ఆంధ్రశబ్దచింతామణి వ్యాఖ్యాత. దాదాపు పన్నెండు గ్రంథాలు రచించాడు. భర్తృహరి సుభాషిత త్రిశతిని తెలుగులోకి అనువదించిన వారిలో మొదటివాడు. పాండిత్య స్ఫోరకంగా, ధారాళమైన శైలితో ఈయన రచన సాగుతుంది.

పద్యం రసానుభూతిని కల్గిస్తుంది. అందుకు కారణాలు రెండు. ఒకటి భావం రెండోది అలంకారం. ఈ అలంకారం శబ్ద, అర్థ సంబంధమైనది.

ఏదైనా కావచ్చు. పద్యం ఛందస్సులో ఒదిగి పోయి, లయాత్మకంగా గానయోగ్యంగా ఉంటుంది. ధారణకు అనువుగా ఉంటుంది. అందుకే మన ప్రాచీన కవులు స్తుతులు, శాస్త్రవిషయాలు, నైతిక విషయాల్ని పద్యాల్లో చొప్పించి అందించారు. అటువంటి మేలిముత్యాల్లాంటి పద్యాలనుండి కొన్నింటిని ఈ పాఠం ద్వారా తెలుసుకుందాం! పద్య రసానుభూతిని ఆస్వాదిస్తూ నైతిక విలువల్ని పెంపొందించుకుందాం....

## I

శా ॥ ఇల్లాలింటికి దీపమౌననగ హీహీయంచు మందుల్ మహా
భల్లూకాకృతి దోప నవ్వుదురు, దీవ్యద్వ్యోమగంగన్ జటా
పల్లిన్ నీవు ధరించటన్ వినరో, యెవ్వారైన మర్యాద వ
ర్ధిల్లిన్ కాంతల జూడకున్న హితమా? శ్రీలొంక రామేశ్వరా!



Downloaded from www.apteachers.in

www.apteachers.in



సీ ॥ గుణమింత కుదురక గుళ్ళు తిరుగటయేల?
సంస్కారమబ్బని చదువులేల?
చిత్తంబు నిలువని శివపూజలవియేల?
శాంతిగూర్చని యోగసాధనేల?
మంచిని పెంచని మలినమతము లేల?
హితబుద్ధి గలుగని వ్రతములేల?
అభ్యుదయము గాని ఆచారతతియేల?
తగురక్ష సేయని ధర్మమేల?

తే ॥ దమము శమము కూడని జపతముల లేల?
స్వామి! నీభక్తి కలుగని జన్మమేల?
వరశుభ విలాస! శ్రీనింబగిరివాస!
భవ్యగుణధామ! నరసింహ! దివ్యనామ!!

**ఆలోచించండి - చెప్పండి**

- ఇంటికి దీపం ఎవరు?
- శివుడు గంగను తలపైధరించడాన్ని నీవెలా భావిస్తున్నావు?
- నిజమైన చదువేది?
- ఎప్పుడు జన్మ సార్థకమౌతుంది?
- నింబగిరి నృసింహ శతక మకుటమేది?

## II

శా ॥ఆరాధించుట వ్యక్తిపూజ అదికాదా ద్వేషమారెండు కా
వా? రాణించునుపాయమే దొరకదొరా! రాగవిద్వేషపుం
బోరాటమ్ముల ఆరటాలెపుడు బోవున్? వచ్చునైక్యమ్మెటుల్?
రారాజత్వవిరాడ్వచోనిచయ సారా! విశ్వనాథేశ్వరా!

చ ॥అనయము దోషమే పరులయందు కనుంగొని పల్కునట్టి యా
జనుని కొగిన్ గుణగ్రహణశక్తి నశించును; మంచి మాత్రమే
జనములలోన చూడగల చక్కని చూపులు పల్కునాల్క నా
కెనయగనిమ్ము వేంకటపతీ! అఖిలాండపతీ! శ్రియ:పతీ!

**ఆలోచించండి - చెప్పండి**

- వ్యక్తిపూజ అంటే ఏమిటి?
- రాగద్వేషాలు మానవులకు ఎందుకుంటాయి?
- ఐక్యత ఎలా కల్గుతుంది?
- పరుల్లో ఏం చూడాలి?
- కవి ఏం కోరుకుంటున్నాడు?

## III

చ ॥ఈ కులభేదముల్ తగనివెంతయు కీడొనరించునంచు, తా
మే కులసంఘముల్ నిలుపమేలగునా? ఇదియేమివింత? ఈ
లోకుల మోసగించు కథలొప్పునె నాయకులైన వారికిన్
బాకవరాంజనేయ! ఖలభంజన! సాధుజనానురంజనా!

ఉ॥ పట్టుగ నీశ్వరుండు తన పాలిట నుండిపుడిచ్చినంతలోఁ
దిట్టక దీనదేహులను తేటగ లాలనజేసి, యున్నమున్
పెట్టు వివేకి మానసముఁ బెంపొనరించుచు నూరకుండినన్
గుట్టుగ లక్ష్మిఁబొందుఁ; దరిగొండనృసింహ! దయాపయోనిధీ!

**ఆలోచించండి - చెప్పండి**

- ఏవి కీడును కల్గిస్తున్నాయి?
- నాయకులు ఏంచేస్తున్నారు?
- 'ఖలభంజన' అంటే ఏంటి?
- ఎవరిని ఆదరించాలి?
- లక్ష్మి ఎప్పుడు వచ్చి చేరుతుంది?


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

Downloaded from www.apteachers.in



## IV

ఉ॥ బీదలకన్న వస్త్రములు పేర్మినొసంగుము తుచ్ఛసౌఖ్యసం
పాదనకై యబద్ధముల బల్కకు, వాదములాడబోకు, మ
ర్యాదనతిక్రమింపకు, పరస్పరమైత్రి మెలంగు, మిట్టివే
దములంచెరుంగుము, వివేకధనంబిది చిత్తమా!

మ॥ సిరిలేకైన విభూషితుండె యయి భాసిల్లున్ బుధుండౌదలన్
గురుపాదానతి కేలనేనీగి చెవులందు న్విన్కి వక్త్రంబునన్
స్థిరసత్యోక్తి భుజంబులన్విజయమున్జిత్తం బునసన్నమనో
హర సౌజన్యము గల్గిన న్సురభిమల్లా! నీతివాచస్పతీ!

### ఆలోచించండి - చెప్పండి

- *బీదలకేమివ్వాలి?*
- *ఏవి మంచి లక్షణాలు?*
- *'మైత్రి' అనే పదానికి మరిన్ని అర్థాలు చెప్పండి.*
- *ఏవి నిజమైన ఆభరణాలు*
- *నోటికి మాటే ఆభరణం అన్నారు కదా! దీనిపై నీ అభిప్రాయమేమిటి?*

## సారాంశం

1. ఓ రామేశ్వరా ! ఇల్లాలే ఇంటికి దీపం అనే మాట వింటే అల్పజ్ఞానులు విరగబడి నవ్వుతారు. కానీ పవిత్రమైన ఆకాశగంగను నీవు తలపై దాల్చిన విషయం వారికి తెలియదేమో! మర్యాదతో స్త్రీని గౌరవించడమే మంచిది కదా! స్త్రీని గౌరవించడమనే భావన ఈపద్యంలో ప్రస్ఫుటమవుతుంది. (సిరికొండకు 7 కి.మీ. దూరంలో అడవిలో గల లొంకలో వెలసిన ఈశ్వరుడే లొంకరామేశ్వరుడు)
2. నింబగిరిలో వెలసినదేవా! శ్రేష్టమైన శుభాలతో అలరారే వాడా! అత్యుత్తమ గుణాలు కలవాడా! నరసింహదేవా! మంచి స్వభావం లేకుండా ఎన్నికార్యాలు చేసినా ఏంలాభం? సత్ప్రవర్తన లేకుండా ఆలయాలు తిరగడం వృథా. సంస్కారం నేర్పని చదువు, చాంచల్య మనసుతో చేసేశివపూజ కూడా వ్యర్థమే! శాంతినివ్వని యోగసాధన, మంచినిపెంచని మతం, మేలుకోరని వ్రతం, చైతన్యం కల్గించని ఆచారాలు, లోకరక్షణచేయని ధర్మం వల్ల ప్రయోజనం శూన్యం. ఓ స్వామీ! ఇంద్రియనిగ్రహం, శాంతి కల్గించని జపతపాలు, నీమీద భక్తి లేని జన్మ వ్యర్థమే కదా! ఏపని చేసినా సత్ఫలితాన్నివ్వాలనే ఆకాంక్ష ఈ పద్యంలో ద్యోతకమవుతుంది.
3. కవిశ్రేష్ఠుల మాటల శక్తియై వెల్గొందే విశ్వనాథేశ్వరా! వ్యక్తిని ఆరాధించడమో, ద్వేషించడమో తప్ప వేరే మార్గమేలేదా? అనురాగం, విరోధం అనే పోరాటాల ఆరాటాలు తొలగిపోయే కాలమెప్పుడు వస్తుందో? ప్రజలమధ్య ఐకమత్యం ఎలా వస్తుందోగదా! సామాజిక సమైక్యతా భావన కవికాంక్షించాడు.
4. అఖిలాండనాయకా! లక్ష్మీవల్లభా! వేంకటపతీ! ఇతరుల్లో ఎల్లప్పుడూ తప్పులు వెతికేవానికి మంచిని గ్రహించేశక్తి సన్నగిల్లుతుంది. అందరిలోనూ మంచిని దర్శించే చూపులు, అందరితో మంచిగా మాట్లాడే నాలుక నాకివ్వుతండ్రీ! వ్యక్తిత్వ వికాససూత్రం ఇందులో దాగిఉంది. సకారాత్మక ఆలోచన, సమ్యక్‌దృష్టి అనే శ్రేష్ఠ భావన విద్యార్థులకు అత్యంతావశ్యకం.



Downloaded from www.apteachers.in

www.apteachers.in



5. బాకవరంలో వెలసిన ఆంజనేయా! దుర్మార్గుల్ని అంతమొందించేవాడా! శ్రేష్ఠజనావళికి ఆనందం కల్గించేవాడా! కులభేదాలు ప్రజలమధ్య విద్వేషాన్ని రగిలించి కీడు కల్గిస్తాయి. నాయకులు కులసంఘాలకు మద్ధతునిస్తూ ప్రజల్ని మోసగించడం మంచిదికాదు. మానవులంతా సమానమేననే విశ్వమానవసౌభ్రాతృత్వ దృక్పథాన్ని చాటుతుందీపద్యం.

6. దయాసముద్రుడా! తరిగొండ నృసింహదేవా! వివేకి అయినవాడు తనకు భగవంతుడు ప్రసాదించిన దానిలో –అనాథలకు నిరుపేదలకు కసరుకోక ఆప్యాయతతో లాలిస్తూ అన్నంపెడతాడు. అలాంటి సహృదయుణ్ణి సంపదలకు అధిదేవత అయిన లక్ష్మి గుట్టుచప్పుడు కాకుండా వచ్చి వరిస్తుంది. దీనులకు చేసే అన్నదానానికి ఇంతటి ప్రాశస్త్యం ఉందని తాత్పర్యం.

7. చిత్తమా! పేదవారికి అన్నదానం, వస్త్రదానం అధికంగా చేయు. నీచమైన సుఖాలకోసం అబద్ధాలాడకు. అనవసరంగా ఎవరితోనూ వాదనకు దిగకు. మర్యాద, హద్దుమీరి ప్రవర్తించకు. అందరితో సఖ్యతతో మెలగు. ఈ సూత్రాలనే వేదాలుగా భావించు. వివేకులకు ఈ లక్షణాలే సంపదగా భాసిల్లుతాయి. ఇందులో సామాజిక జీవన విధానం ఎలా ఉండాలో చెబుతూ వ్యక్తిత్వనిర్మాణం బోధించబడింది.

8. నీతివాచస్పతివైన సురభిమల్లా! సిరిసంపదలు లేకున్నా శ్రేష్ఠునికి ప్రత్యేక లక్షణాలే సహజాలంకారాలు. శిరస్సుకు గురువుల్ని నమస్కరించే గుణం, చెవులకు శ్రేష్ఠశ్రవణం, నోటికి సత్యవాక్కునుపలికే లక్షణం బాహువులకు ఎదురులేని పరాక్రమం కల్గి ఉండడమనే గుణం, మనస్సుకు ఆకట్టుకునే మంచిలక్షణం, ఉన్నవారు ఐశ్వర్యం లేకున్నా ప్రకాశిస్తారు. మంచి లక్షణాలే సజ్జనులకు ఆభరణాలుగా భాసిల్లుతాయి.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

Downloaded from www.apteachers.in

www.apteachers.in

# ఇవి చేయండి

## I. అవగాహన - ప్రతిస్పందన

**1. కింది అంశాల గూర్చి మాట్లాడండి.**

అ) సంస్కారం

ఆ) పత్రాలు

ఇ) ఆచారాలు

ఈ) దానగుణం

**2. పాఠంలోని పద్యాల ఆధారంగా కింది వాక్యాలకు తగిన పద్యపాదం గుర్తించండి.**

అ) ఎల్లప్పుడు ఇతరుల దోషాలను చూడటం.

ఆ) పేదవారికి ఆహారం, బట్టలు దానం చేయడం.

ఇ) సంపద రహస్యంగా వచ్చి చేరుతుంది.

ఈ) మర్యాదతో స్త్రీలను గౌరవించకపోతే మేలుజరగదు.

**3. కింది పద్యాలను పాదభంగం లేకుండా పూరించండి.**

అ) ఇల్లాలింటికి .......................... రామేశ్వరా!

ఆ) సిరిలేకైన ........................ వాచస్పతీ!

**4. కింది పద్యాలను చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**

సత్యసూక్తి ఘటించు, ధీజడిమ మాన్చు
గౌరవమొసంగు, జనులకుఁగలుషమడచు
కీర్తిప్రకటించు, చిత్త విస్ఫూర్తి జేయు
సాధుసంగంబు సకలార్థ సాధనుబు.

♦ ప్రశ్నలు

అ) సూక్తి అంటే ఏమిటి?

ఆ) కీర్తి ఎలా వస్తుంది?

ఇ) సాధుసంగంబు వల్ల ఏం జరుగుతుంది?

ఈ) ఈ పద్యానికి శీర్షిక సూచించండి.



Downloaded from www.apteachers.in

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

**1. కింది ప్రశ్నలకు ఆలోచించి ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

అ) 'మంచి లక్షణాలే నిజమైన ఆభరణాలు' దీనిని సమర్థిస్తూ మీ సొంతమాటల్లో రాయండి.

ఆ) వివేకిలక్షణాలేవి?

ఇ) లక్ష్మి ఎవరి వద్దకు వచ్చి చేరుతుంది?

ఈ) రాగవిద్వేషాల ఆరాటపోరాటాలు పోవాలని కవి కాంక్షించాడు గదా! దీనిపై మీ అభిప్రాయమేమిటి?

ఉ) "పట్టుగనీశ్వరుడు..." అనే పద్యభావాన్ని మీ సొంతమాటల్లో రాయండి.

**2. కింది ప్రశ్నలకు ఆలోచించి పదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

అ) సజ్జన లక్షణాలు పేర్కొనండి.

ఆ) నైతిక విలువలంటే ఏమిటి? మీరు కొంత మందిలో గమనించిన విలువల్ని పేర్కొనండి.

**3. కింది ప్రశ్నలకు సృజనాత్మకంగా రాయండి.**

రాగద్వేషాల ఆరాటపోరాటాల్లో కొట్టుమిట్టాడే ప్రజల్లో ఐకమత్యం రావాలని కవికాంక్షించాడు కదా! ప్రజలందరినీ ఏకతాటిపైకి రమ్మని తెలుపుతూ ఒక కరపత్రం రాయండి.

(లేదా)

పాఠంలోని పద్యాల ఆధారంగా సూక్తులు / నీతివాక్యాలు / నినాదాలు రాయండి.

(లేదా)

పేదవారిని ఆప్యాయంగా లాలిస్తూ దానం చేయమన్నారు కదా! మీ పరిసరాల్లో ఎవరైనా దాతలుంటే వారిని ప్రశంసిస్తూ అభినందన పత్రం రాయండి.

## III. భాషాంశాలు

### పదజాలం

**1. కింది పదాలకు అర్థాలు రాసి వాటితో సొంత వాక్యాలు రాయండి.**

ఉదా।। శమము = శాంతి

ప్రజలమధ్య శాంతి నెలకొన్నప్పుడే ఐకమత్యం పరిఢవిల్లుతుంది.

1) అనయము =

_______________________________________________

2) బుధులు =

_______________________________________________



Downloaded from www.apteachers.in

3) మైత్రి =

___________________________________________

4) సౌజన్యం =

___________________________________________

**ఆ) కింది పదాలకు పదపట్టిక ఆధారంగా వ్యుత్పత్తి అర్థాలు రాయండి.**

1) దివ్యము 2) శివుడు 3) వాచస్పతి 4) శ్రియ:పతి

**ఇ) కింది పదాలకు పర్యాయ పదాలు రాసి, వాటితో వాక్యాలు రాయండి.**

ఉదా ॥ గంగ – భాగీరథి, జాహ్నవి

భాగీరథి తీరంలో ఋషులు తపస్సు చేస్తున్నారు. పరమ పావనిగా జాహ్నవి పేరు గాంచింది.

1) శివుడు –

2) మైత్రి –

3) దయ –

4) గుడి –

**ఈ) కింది వాక్యాలను గమనించండి. ఆయా వాక్యాల్లోని ప్రకృతి వికృతుల్ని గుర్తించి పట్టికగా కూర్చండి.**

1) భారతీయ ధర్మం సర్వోత్కృష్టమైంది. బుద్ధుడు కూడా ధర్మాన్ని బోధించాడు.

2) ఓ సామి! కుడివైపుగా వెళ్తే స్వామి వారి గుడివస్తుందా?

3) సిరులు కురిపించే లక్ష్మీదేవి శ్రీమంతుల్ని చేస్తుంది.

4) ఆలోచనలు స్థిరంగా ఉండాలి. తిరమైన బుద్ధి వివేకుల లక్షణం.

## IV. భాషా కార్యకలాపాలు

- ------------------------------------

## V. వ్యాకరణాంశాలు

### పునశ్చరణ

**1. కింది సందర్భాలలో పునరుక్తమయిన హల్లులను పరిశీలించండి. అవి వృత్యనుప్రాస అలంకారాలవునో కాదో చర్చించండి.**

అ) నీ కరుణ్యాకటాక్ష వీక్షణములకై నిరీక్షించుచున్నారము.

ఆ) అడిగెదనని కడువడిఁజను
నడిగినఁదను మగుడనుడుగడని నడయుడుగున్.

ఇ) మకరంద బిందు బృంద రసస్యందన మందరమగు మాతృభాషయే.



Downloaded from www.apteachers.in

www.apteachers.in

ఈ) చూరుకు, తేరుకు, యేరుకు, నారకు, దారువును వాడు నరవరులిలలోన్.

ఉ) బాకవరాంజనేయ! ఖలభంజన! సాధుజనానురంజనా!

## పరిచయం

### విసర్గసంధి

**1. సంస్కృత పదాల మధ్య విసర్గ మీద తరచు సంధి జరుగుతూంటుంది. అది వేర్వేరు రూపాలుగా ఉండటం గమనిద్దాం. కింది ఉదాహరణలు విడదీసి చూడండి.**

అ) నమోనమః

ఆ) మనోహరం

ఇ) పయోనిధి

ఈ) వచోనిచయం

- పై పదాలను విడదీస్తే – ఈ కింద విధమైన మార్పులు జరిగాయా?

అ) నమః + నమః

ఆ) మనః + హరం

ఇ) పయః + నిధి

ఈ) వచః + నిచయం

} అకారాంత పదాల మీదున్న విసర్గ లోపించి, అకారం 'ఓ'కారంగా మారింది.

**2. కింది పదాలు కలిపి, మార్పును గమనించండి.**

అ) మనః + శాంతి

ఆ) చతుః + షష్టి

ఇ) నభః + సుమం

- పదాలను కలుపగా వరుసగా మనశ్శాంతి, చతుష్షష్టి, నభస్సుమం అనే రూపాలు ఏర్పడ్డాయి కదా! (విసర్గమీద శ, ష, స లు ద్విత్వాలుగా మారడం గమనించండి.)

**3. కింది పదాలను విడదీయండి.**

అ) ప్రాతఃకాలము

ఆ) తపఃఫలము

- 'స' కారం (స్) విసర్గరూపంగా ప్రయోగింపబడుతుంది. అందుకే నమస్కారము, శ్రేయస్కరము, వనస్పతి మొదలగు సందర్భాల్లో సంధిలేదు.)

**4. కింది పదాలను కలిపి, మార్పును గమనించండి.**

ఉదా॥ అంతః + ఆత్మ = అంతరాత్మ



Downloaded from www.apteachers.in



అ) దుః + అభిమానం = ____________
ఆ) చతుః + దిశలు = ____________
ఇ) ఆశీః + వాదము = ____________
ఈ) పునః + ఆగమనం = ____________
ఉ) అంతః + మధనం = ____________

అంతః, దుః, చతుః, ఆశీః, పునః మొదలైన పదాల విసర్గ రేఫ (ర్) గా మారడం గమనించండి.

**5. కింది పదాలు విడదీయండి.**

ఉదా।। ధనుష్కోటి = ధనుః + కోటి ( ధనుస్ + కోటి )
అ) నిష్ఫలము = ____________ ( )
ఆ) దుష్కరము = ____________ ( )

ఇస్, (ఇః), ఉస్ (ఉః)ల విసర్గకు క, ఖ, ప, ఫ లు కలిసినప్పుడు విసర్గ (స్) 'ష' కారంగా మారుతుంది.

**6. కింది పదాలు విడదీయండి.**

ఉదా।। నిస్తేజము = నిః + తేజము
అ) దుశ్చేష్టితము = ________ + ________
ఆ) ధనుష్టంకారము = ________ + ________
ఇ) మనస్తాపము = ________ + ________

విసర్గకు.... చ, ఛ లు పరమైతే 'శ' ట, ఠ లు పరమైతే 'ష' త, థ లు పరమైతే 'స' వస్తుంది.

- పై ఉదాహరణలన్నీ పరిశీలించిన మీదట విసర్గ సంధి ఆరు విధాలుగ ఏర్పడుతున్నదని తెలుస్తున్నది.

i) అకారాంత పదాల విసర్గకు వర్గ ప్రథమ ద్వితీయాక్షరాలు (క, చ, ట, త, ప; ఖ, ఛ, ఠ, థ, ఫ), శ, ష, స లు గాక మిగతా అక్షరాలు కలిసినప్పుడు విసర్గలోపించి 'అ'కారం 'ఓ' కారంగా మారుతుంది.

ii) విసర్గకు శ, ష, స లు కలిసినప్పుడు శ, ష, స లు ద్విత్వాలుగా మారుతాయి.

iii) విసర్గమీద క, ఖ, ప, ఫ లు వస్తే, మార్పురాదు (సంధి ఏర్పడదు).

iv) అంతః, దః, చతుః, ఆశీః, పునః మొదలైన పదాల విసర్గ రేఫ (రు) గా మారుతుంది.

v) ఇస్, ఉస్‌ల విసర్గకు క, ఖ; ప, ఫ లు కలిస్తే విసర్గ 'ష' కారంగా మారుతుంది.

vi) విసర్గకు, చ, ఛ లు పరమైతే 'శ' కారం; ట, ఠ లు పరమైతే 'ష' కారం; త, థ లు పరమైతే 'స' కారం వస్తాయి.

సూక్తి



Downloaded from www.apteachers.in